రైతులకు అండగా ఉండే పార్టీలకే మద్దతు

సంగారెడ్డి, మార్చి12: రాష్ట్రంలో రైతుల కష్టాలు, సమస్యలు పట్టించుకోని పార్టీలకు పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, అన్నదాతలకు అండగా ఉండే పార్టీలను ఆదరించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కాసాల రాఘవేందర్‌రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో తెలంగాణ రైతు రక్షణ సమితి సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశానికి జిల్లాలోని రైతు సంఘాల ముఖ్య నాయకులు, అన్నదాతలు తరలివచ్చారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల్లో రైతులకు స్పష్టమైన హామీలు ఇచ్చే రాజకీయ పార్టీలకే ఓట్లు వేయాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించకపోవడంతో అన్నదాతలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అన్నదాతలు సంఘటితమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల రైతులు

రైతుల సమస్యల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అందోల్, మార్చి 12: జోగిపేట కోర్టు ఆవరణలో ఈనెల 16న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. మంగళవారం జోగిపేట కోర్టులో జిల్లా లీగల్ సర్వీస్ ఆదేశాల మేరకు నిర్వహించిన లోక్‌అదాలత్ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శనివారం నిర్వహించే లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం ఉండే కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ విషయంపై న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్జి ధనలక్ష్మి, పీపీ స్వాతీగౌడ్, ఏజీపీ వర్మ, ఎస్సైలు అరుణ్‌కుమార్ గౌడ్, కోటేశ్వర్ రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి హనుమంతరావు

రైతులకు అవగాహన

సిర్గాపూర్, మార్చి 12: సిర్గాపూర్ రైతువేదికలో మంగళవారం రైతునేస్తం ప్రత్యేక కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. రైతులకు వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై వీడియోకాన్ఫరెన్సులో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ సుచరిత అవగాహన కల్పించారు. కాన్ఫరెన్సులో మామిడిలో పిందెలు రాలడం, అందుకు గల కారణాలు, వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో శశాంక్, ఏఈవోలు రఘునాథ్, భార్గవ్ చారి, శివకుమార్, శ్వేత, సిబ్బంది, రైతులు ఉన్నారు.

సిర్గాపూర్ : రైతునేస్తం వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న రైతులు

పెండింగ్ దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 12: జిల్లాలో ధరణి స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డీవోలు, తహసీల్దార్లకు కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు ఇప్పటి వరకు 61శాతం మాత్రమే పూర్తయ్యాయని, వారంలోగా వందశాతం పూర్తి చేయాలన్నారు. పరిశీలించిన దరఖాస్తులను త్వరితగతిన కలెక్టర్ కార్యాలయానికి పంపించాలన్నారు. సంగారెడ్డి, అందోల్ డివిజన్లలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు సమర్పించాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ డివిజన్ కమిటీలు ఎన్నిక

జిన్నారం, మార్చి 12 : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హెచ్-82 తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ సబ్ డివిజన్ కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడు రఘు, ప్రధానకార్యదర్శి మౌలానా ఆధ్వర్యంలో హెచ్-82యూనియన్ విద్యుత్ ఎంప్లాయీస్ అధ్యక్ష, కార్యదర్శులను నియమించారు. పటాన్‌చెరు సబ్‌డివిజన్ అధ్యక్షులుగా అనిల్‌బాబు, వెంకటేశ్, గుమ్మడిదల అధ్యక్షుడిగా సుధాకర్, ప్రధానకార్యదర్శిగా నాగేందర్, రామచంద్రాపురం అధ్యక్షుడిగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, ఐడీఏ బొల్లారం అధ్యక్షుడిగా రమేశ్, ప్రధానకార్యదర్శిగా అజయ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శ్రీశైలం, అరుణ్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేజీబీవీలో స్వయం పాలన

సిర్గాపూర్, మార్చి 12: సిర్గాపూర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో మంగళవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రత్యేకాధికారి లలిత పర్యవేక్షణలో బాలికలు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

స్వయంపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ప్రిన్సిపాల్, అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, టీచర్లు, సిబ్బంది బాలికలు ఉన్నారు.

సిర్గాపూర్: కస్తూర్బాలో స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

18 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం

అందోల్, మార్చి 12: అందోల్-జోగిపేట మున్సిపాలిటీ 18 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేసింది. మంగళవారం చైర్మన్ గూడెం మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి 18అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపాలిటీ బడ్జెట్ అంచనా ఆదాయం రూ. 51.07కోట్లు కాగా, వ్యయం రూ. 50.88కోట్లుగా ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో కమిషనర్ తిరుపతి, వైస్‌చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, రేఖా ప్రవీణ్, చందర్‌నాయక్, దుర్గేశ్, భవానీనాగ రత్నంగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

'పారగాన్' పరిశ్రమ సహకారం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మార్చి 12 : పారగాన్ పరిశ్రమ సహకారం స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ మార్క్స్‌కాలనీలో పారగాన్ పరిశ్రమ ఆర్థిక సహకారంతో రూ.కోటి 30లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు చదివే మార్క్స్‌కాలనీలో కార్పొరేట్‌స్థాయిలో పాఠశాలను నిర్మించి ఇచ్చిన పారగాన్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. మీ స్ఫూర్తిని మరిన్ని పరిశ్రమలు తీసుకొని సీఎస్సార్ నిధులు ఖర్చు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అష్టల్, మాజీ కార్పొరేటర్ అంజయ్యయాదవ్, బండలగూడ అధ్యక్షుడు గోపాల్, పరిశ్రమ డైరెక్టర్ సిద్ధార్థ్, ప్రతినిధులు బీను, శ్రీజిత్, మల్లేశ్ యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పాఠశాలను ప్రారంభించిన పారగాన్ ప్రతినిధులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- బ్రిడ్జి, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

జిన్నారం, మార్చి 12: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. మంగళవారం మండలంలోని అండూరులో కల్వర్టు, జంగంపేట-వావిలాల గ్రామాల మధ్య రూ.76లక్షలతో చేపట్టే బ్రిడ్జి నిర్మాణ పనులకు జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అవసరమైన బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇవి పూర్తయితే ప్రజలకు దూరభారం తగ్గుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తి సహకారం అందించి నిధులు కేటాయించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం లక్ష్మీపతిగూడెంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశం గౌడ్, ఎంపీటీసీలు ఆకుల భార్గవ్, మాజీ సర్పంచ్‌లు ఖదీర్, చిట్ల సత్యనారాయణ, శెట్టి శివరాజ్, ఆంజనేయులు, రాములు యాదవ్, రవీందర్, వెంకటయ్య, లావణ్యాజీవన్, మాజీ ఎంపీటీసీ బశెట్టిరాజు, కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సార నరేందర్, బత్తుల మహేశ్, ఆంజనేయులు, నవనీత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శాంత వర్మారెడ్డి, కరుణాకర్‌గౌడ్, శంకరప్ప, బీమ్‌రావు, నరేందర్‌గౌడ్, బ్రహ్మేందర్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, ఆదర్శ్, మందుమూల ఆంజనేయులు, కుమ్మరి కృష్ణ, భవాని అశోక్, అంతయ్య, దుంపల శంకరయ్య, సార శ్రీనివాస్, భవానీరమేశ్, నర్సింహులు, పట్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

జంగంపేట-వావిలాల గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం

తూతూ మంత్రంగా మరమ్మతు పనులు

హత్నూర, మార్చి12: మండలంలోని పలు గ్రామాల బీటీ రోడ్ల మరమ్మతు పనులను తూతూమంత్రంగా చేపట్టి చేతులు దులుపుకున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. హత్నూర, గోవిందరాజ్‌పల్లి, సిరిపుర, దౌలాపూర్, సికింద్లాపూర్ తదితర గ్రామాల బీటీ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఇటీవల మరమ్మతు పనులు చేపట్టారు. పనులను పూర్తిస్థాయిలో చేపట్టకుండా వదిలేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అంతేకాకుండా మరమ్మతు పనులను నాణ్యతా లోపంతో చేపట్టడంతో రోడ్లు మళ్లీ ధ్వంసమవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే నాణ్యతాలోపంగా పనులు చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దౌలాపూర్ శివారులో నాణ్యతాలోపంగా చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులు

దివ్యాంగులకు చేయూత

హత్నూర, మార్చి12: మండలంలోని పలు గ్రామాల చెందిన దివ్యాంగులకు సునీతమ్మ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చేయూతనందించారు. 12మంది దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసిన సంస్థ సభ్యులు మంగళవారం సంగారెడ్డిలో నిర్వహించిన సదరం క్యాంపునకు తరలించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు శివశంకర్‌రావు, నరేందర్, రవి, సాయి, కుమార్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు దివ్యాంగులను తరలిస్తున్న సంస్థ ప్రతినిధులు

పోటీల్లో విద్యార్థి ప్రతిభ

బొల్లారం, మార్చి 12: డాక్టర్ రంగాచార్య స్మారక సమితి ఆధ్వర్యంలో డిసెంబర్‌లో విద్యార్థులకు నిర్వహించిన కథారచన పోటీల్లో బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి వెంకటరావుకు ద్వితీయ బహుమతి లభించినట్లు తెలుగు భాషా ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల నుంచి 18 మంది బాల రచయితలు ఈ పోటీల్లో పాల్గొనగా వెంకటరావు రాసిన 'పట్టుదల' కథ రచనకు ద్వితీయ బహుమతి లభించిందని తెలిపారు. సోమవారం హైదరాబాదులోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి వెంకటరావుకి నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారని తెలిపారు. విద్యార్థి వెంకటరావు ప్రతిభను హెచ్ఎం మంగీలాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతి అందుకుంటున్న బొల్లారం విద్యార్థి వెంకటరావు

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

వట్‌పల్లి, మార్చి.12: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మాజీఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మంగళవారం పోతులబొగుడలో నిర్వహించిన వట్‌పల్లి మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి నిరాశ చెందొద్దని, ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుదామన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని వారు చెప్పిన అబద్ధాలు, చేసిన అసత్య ప్రచారాలు ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. వారికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయమే లక్ష్యంగా కార్యకర్తలను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్‌చైర్మన్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వినోద్‌గౌడ్, నాయకులు వీరారెడ్డి, బస్వరాజ్, శివాజీరావు, శేఖర్, మల్లేశం, నర్సింహులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

జేఎన్టీయూలో విద్యార్థులకు అవగాహన

చౌటకూర్, మార్చి 12: మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కెరీర్ వ్యవస్థాపకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాంక్ క్యాపిటల్ సహ వ్యవస్థాపకుడు శరత్ హాజరై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాల ద్వితీయ, చివరి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న అవకాశాలను ఉపయోగించుకొని కెరీయర్ ఎంపికలను అన్వేషించుకొని, ఆవిష్కరణ, సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, విభాగాధిపతులు ఆచార్య శ్రీనివాసులు, రజనేశ్, జ్యోషిశ్రీపాద్ పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

టీఎన్జీవోస్ కేంద్రసంఘం అధ్యక్షుడికి సన్మానం

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా కమిటీ సభ్యులు

సంగారెడ్డి, మార్చి12: టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌ను టీఎన్జీవోస్ జిల్లా సంఘం నాయకులు సన్మానించారు. మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్లి నాంపల్లిలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో జగదీశ్వర్‌ను జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జగదీశ్వర్‌ను కలిసి వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహులు, నిర్మల, రాజకుమారి, గౌస్ మొయినొద్దీన్, నేతి శ్రీనివాస్, సిద్దిరామ్, సుధామణి, మమత, సుధారాణి, షకీల్, విజయ్‌కుమార్, యాదవరెడ్డి, వెంకటేశం, ప్రమోద్ ఉన్నారు.

నాలాల శుభ్రతకు చర్యలు

రామచంద్రాపురం, మార్చి12: నాలాల శుభ్రతకు చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. మంగళవారం ఆర్సీపురం డివిజన్‌లోని పాషానగర్ బస్తీలో రూ.40లక్షలతో పూడికతీత పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్సీపురం డివిజన్‌లోని ఓపెన్ డ్రైనేజీలు, నాలా ల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలిగించేందుకు పూడికతీత పనులను ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జాతీయస్థాయిలో జరిగిన ఈస్టర్న్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్‌లో రజత పతకం సాధించిన సుంకు హర్షవర్ధన్‌రావును, కుస్తీ పోటీల్లో జాతీయస్థాయిలో కాంస్య పతకం, సౌత్ ఇండియాలో 10 బంగారు పతకాలు, తెలంగాణ కేసరి ఓపెన్ టైటిల్‌లో 8 బంగారు పతకాలు సాధించిన సుంకు కారుణ్యను సన్మానించి అభినందించారు.

పూడికతీత పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పానగేశ్

సీసీ రోడ్లు ప్రారంభం

సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట్ మార్చి 12: మండలకేంద్రంలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు.

అనంతరం నిజాంపేట్ గ్రామంలో హైమస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. శాఖాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని కోరారు. నారాయణఖేడ్ నుంచి శాఖాపూర్‌కు కిలోమీటర్ దూరం ఉన్నప్పటికీ బీటీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తొందరలోనే రోడ్డు వేస్తామని హామీనివ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంపీపీ తనయుడు రమేశ్‌చౌహాన్, మాజీ ఎంపీపీ మల్లేశం, ఎంపీటీసీ సబిత, లింగారెడ్డి, దుర్గారెడ్డి, రఘుపతిరెడ్డి, రాధాకిషన్, సప్తగిరి, జాలశంకర్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

అందోల్, మార్చి 12: మండలంలోని డాకూర్ రైతువేదికలో మంగళవారం రైతులకు వీడియోకాన్ఫరెన్స్‌లో అవగాహన కల్పించినట్లు ఏడీఏ అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్‌సుచరిత, ఏవో విజయరత్న, ఉద్యానవన శాఖ అధికారి కిర్తీ కృష్ణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

డాకూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తహసీల్దార్ మృతి

న్యాల్‌కల్, మార్చి 12: అనారోగ్యంతో న్యాల్‌కల్ తహసీల్దార్ భానుకిరణ్ మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. శరీరం చికిత్సకు సహకరించకపోవడంతో మంగళవారం ఉదయం మృతి చెందినట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. 6 డిసెంబర్ 23న మహబూబ్‌నగర్ నుంచి బదిలీపై న్యాల్‌కల్ తహసీల్దార్‌గా వచ్చారు. ఆయన మృతిపై మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో తహసీల్దార్ భానుకిరణ్ అంత్యక్రియలకు మండల డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆర్ఐ దుర్గయ్య, సిబ్బంది హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

న్యాల్‌కల్, మార్చి 12: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాట్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ కింద మంజూరైన రూ. 10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ పాటిల్, బాబూరావు పాటిల్, సుభాశ్, మల్లికార్జున్, సంగన్నపాటిల్, నగేశ్, జైపాల్ పాల్గొన్నారు.

తాట్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ కింద చేపట్టిన సీసీ రోడ్డు పనులు

నేడు ప్రజాదర్బార్

న్యాల్‌కల్, మార్చి 12 : న్యాల్‌కల్ ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించనన్నట్లు మండల అభివృద్ధి అధికారి సురేశ్, ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ రంగారావు తెలిపారు. 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.3.9కోట్లతో చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేపట్టారు. దీనిపై ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9గంటలకు జరగనున్న ప్రజాదర్బార్‌కు మండలంలోని ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు విధిగా హాజరుకావాలని సూచించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హత్నూర, మార్చి12: మండలంలోని సిరిపుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లింగాపూర్ గ్రామానికి చెందిన చార్ల మానయ్య జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఆయన కుమారుడు మణిదీప్ అందజేశారు. విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సందీప్, శ్రీనివాస్, నవోజులు, ఉమారాణి పాల్గొన్నారు.